క్లుప్తంగా

శావల్యాపురంలో 34 పోలింగ్ కేంద్రాలు

శావల్యాపురం: నేడు జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని 34 పోలింగ్ కేంద్రాలను తహసీల్దారు నక్కాలక్ష్మి లావణ్య ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ ఎన్నికల సజావుగా జరిగేందుకు ప్రజలందరూ తమవంతు సహకారం అందించాలన్నారు. 34పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ అధికారులు సిబ్బంది మౌలిక వసతులు తదితరవన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు. జిల్లా కలెక్టరు సారథ్యంలో 34 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పీవో, ఏపీవోలకు ఎన్నికల నియమావళి నిబంధనలు సూచనలు చేశామన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో 32 వేల 625 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఇబ్బందులు పడకుండా క్యూలైను పాటించే విధంగా బారికేడ్లు, ఎండ తాపం తగలకుండా ఉండేలా టెంటులు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బీఎల్‌వోలు కూడా పర్యవేక్షణ చేస్తూ విధి విధానాలు వివరించినట్లు తెలిపారు. డిప్యూటీ తహసీల్దారు వేముల వెంకట నాగరాజు, పెరిసోముల నాసరయ్య తదితరులు ఉన్నారు.

పోలీసు బందోబస్తు పటిష్టం

శావల్యాపురం: నేడు జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్ ఆదివారం తెలిపారు. స్థానిక పోలీసు స్టేషను సీఐ మాట్లాడుతూ రూరల్ పరిధిలో నాలుగు మండలాలు ఉండగా అన్నీ పోలింగ్ కేంద్రాల పరిధిలో కేంద్ర బలగాలు కాకుండా ఆదనంగా 1000 మంది పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో మండలానికి కేంద్ర బలగాలు కాకుండా 200 మంది పోలీసులను కేటాయించామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో సీసీ కెమెరాలతో పాటు పోలీసు బందోబస్తు నడుమ స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు. అల్లర్లు, గొడవులకు తావులేకుండా ముందస్తుగా ఇరుపార్టీలకు చెందిన ప్రజా ప్రతినిధులు సంయమనం పాటించాలని ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే అటువంటి వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కూడా ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరం ఉండాలన్నారు. ఎన్నికల ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలన్నారు. ఎస్సై చల్లా సురేష్, రైటరు శ్రీనివాసరావు ఉన్నారు.

నేడే సార్వత్రిక ఎన్నికల పోరు

నరసరావుపేట: నియోజకవర్గంలో అసెంబ్లీ, పార్లమెంటు సార్వత్రిక ఎన్నికలు సోమవారం జరగనున్నాయి. పోలింగ్ ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు నిర్వహించనున్నారు. దీనికి కావల్సిన ఏర్పాట్లను ఆర్వో, ఆర్డీవో పి.సరోజని పూర్తి చేశారు. స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలలో నియోజకవర్గంలోని 246 పోలింగ్ బూత్‌లకు కావాల్సిన ఈవీఎంలు, వీవీ ప్యాడ్స్, ఇతర ఎన్నికల సామగ్రి అందజేశారు. సాయంత్రం ఎసిబ్బంది తమ సామగ్రిని తీసుకొని వారికి కేటాయించిన బూత్‌లకు బయలుదేరి వెళ్లారు. నియోజకవర్గంలో 246 పోలింగ్ బూత్‌లు ఉండగా వాటిని 22 సెక్టార్లుగా విభజించారు. 271 మంది పోలింగ్ అధికారులు, మరో 271 మంది అసిస్టెంట్ అధికారులు విధులు నిర్వహించనున్నారు.

శరవేగంగా వినుకొండ అభివృద్ధి

- వైఎస్సార్ సీపీ పాలనలో ఆసుపత్రుల నిర్మాణం
- పార్కు, స్టేడియం, మున్సిపల్ కాంప్లెక్స్‌లు ఏర్పాటు
- పాఠశాలలకు అదనపు గదులు, కూరగాయల మార్కెట్.. ఇలా ఎన్నో!
- నాడు చెప్పింది ఆచరించి చూపించిన జగనన్న పాలన

వినుకొండ(నూజెండ్ల): వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత జగనన్న హయాంలో స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో వినుకొండ పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందింది. గత 40 ఏళ్లల్లో జరగని అభివృద్ధి జగనన్న పాలనలోనే సాధ్యమైందన్నది వాస్తవం. ప్రధానంగా పట్టణంలో నూతనంగా రూ.2 కోట్ల నిధులతో ట్రామా కేర్ సెంటర్, నూతన పార్కు నిర్మాణం, రూ.153 కోట్లతో వినుకొండకు శాశ్వత మంచినీటి పథకం, చెరువుల అభివృద్ధి, రూ.28 కోట్లతో వినుకొండ కొండపైన రామలింగేశ్వర ఆలయానికి ఘాట్ రోడ్డు నిర్మాణం, పాఠశాల అదనపు తరగతుల నిర్మాణం, అర్బన్ హెల్త్ సెంటర్లు, రూ.40 లక్షల నిధులతో వైఎస్సార్ అగ్రిల్యాబ్, రూ.కోటి నిధులతో మున్సిపల్ స్టేడియంతో పాటు వందల కోట్ల నిధులతో పట్టణాన్ని అభివృద్ధి చేశారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తి కావచ్చాయి. రానున్న విద్యాసంవత్సరంలో పాఠశాల తరగతి గదులు పూర్తయి అందుబాటులోకి వస్తాయి.

దాహార్తి తీర్చారు



వినుకొండకు తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కారం చేశారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే సింగరచెరువును అభివృద్ధి చేసి ప్రతి రోజూ తాగునీరు అందేవిధంగా చర్యలు చేపట్టారు. దీంతో వినుకొండ పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కారమైంది.

నాడిపట్టి.. వైద్యం చేసి..



పట్టణంలోని ఎస్ఎస్‌పీ కాలనీలో అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణం, పూర్తయి సేవలు ప్రారంభించారు. లక్షకు పైగా జనాభా ఉన్న వినుకొండ పట్టణంలో హనుమాన్‌నగర్‌లో మరో హెల్త్ సెంటర్ సేవలు అందిస్తున్నాయి.

అగ్రిల్యాబ్‌తో కల్తీలకు చెక్



రైతులకు కల్తీ విత్తనాలు, ఎరువుల బెడదను నివారించేందుకు వైఎస్సార్ అగ్రి ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. స్థానిక మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన అగ్రిల్యాబ్ రైతులకు మెరుగైన సేవలు అందిస్తుంది.

మనసు పరిమళించెనే..



గతంలో పార్కు అంటే తెలియని వినుకొండ ప్రజలకు వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నూతనంగా పార్కు నిర్మాణం చేశారు.

కొండపైకి ఘాట్ రోడ్డు



వినుకొండ కొండపైన వెలసిన రామలింగేశ్వర స్వామి ఘాట్‌రోడ్డు నిర్మాణం పూర్తి చేసి భక్తులకు కొండపైకి బస్సుల ద్వారా స్వామివారి దర్శనభాగ్యం కల్పించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కృషితో రామలింగేశ్వరస్వామి నూతన దేవాలయం, ఘాట్ రోడ్డు నిర్మాణం అందుబాటులోకి వచ్చాయి.

ఆపద్బాంధవి ట్రామాకేర్



రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు గుంటూరు, నరసరావుపేట వంటి ప్రాంతాలకు ప్రమాద బాధితులను తరలించే దుర్భర పరిస్థితుల నుంచి విముక్తి కల్పిస్తూ వినుకొండ రూ.1.50 కోట్ల నిధులతో ట్రామాకేర్ సెంటర్‌ను వినుకొండ ప్రభుత్వ వైద్యశాలలో అందుబాటులోకి తెచ్చారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు బలగాలు



పోలింగ్ సామగ్రితో సిద్ధంగా ఉన్న పోలింగ్ సిబ్బంది



ప్రత్యేక పోలీసు బలగాలు



పోలింగ్ కేంద్రాలకు సామగ్రిని తరలించేందుకు సిద్ధంగా ఉన్న బస్సులు

నాదెండ్ల: గణపవరం శ్రీ చుండి రంగనాయకులు ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల విధుల్లో పాల్గొననున్న సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ చేశారు. చిలకలూరిపేట ఎన్నికల అధికారి నారద ముని, ఏఈఆర్వోలు జ్వాలా నరసింహం, అఫ్రిపున్నిసాబేగం, గోవిందరావు, జనరల్ అబ్జర్వర్ షామణిపాండే, నరసరావుపేట డీఎస్పీ వర్మ పర్యవేక్షించారు. చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలో 239 పోలింగ్ కేంద్రాలతో పాటూ మరో రెండు యాగ్జిలరీ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పట్టణ పరిధిలో 136వ కేంద్రం, 163వ కేంద్రంలో 1500లకు పైగా ఓటర్లు దాటిన మీదట, ఈ రెండు కేంద్రాలను అదనంగా ఏర్పాటు చేశారు. ఒక్కో కేంద్రానికి 4+1 చొప్పున సిబ్బందిని కేటాయించారు. ఆర్టీసీ బస్సు ద్వారా పోలీసుల భద్రత నడుమ సామగ్రి కేంద్రాలకు తరలించా రు. ఆర్వో నారదముని మాట్లాడుతూ, చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలో 32 కేంద్రాలను క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామన్నారు. నిఘా కెమెరాలను 139 నుంచి 185 వరకూ పెంచినట్లు తెలిపారు. 1 నుంచి 57 వరకూ నాదెండ్ల, 58 నుండి 114 వరకూ యడ్లపాడు, 115 నుండి 241 కేంద్రాలకు పట్టణ, రూరల్ పరిధిలో ఏర్పాటు చేశారు.

సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక బలగాలు...

నియోజకవర్గ పరిధిలో 32 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలున్నాయని, వీటికి ప్రత్యేక పోలీసు బలగాలను ఏర్పాటు చేస్తున్నట్లు నరసరావుపేట డీఎస్పీ వర్మ తెలిపారు. మూడు మండలాలతో పాటూ పట్టణ పరిధిలో జనరల్ పోలీసులతో పాటూ పారా మిలటరీ బలగాలను రంగంలోకి దించారు. చిలకలూరిపేట రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి, అర్బన్ సీఐ రమేష్, మూడు మండలాల ఎస్సైలు భద్రతను పర్యవేక్షిస్తున్నారు.

48 పోలింగ్‌స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటుచేయండి

పోలీసు శాంతిభద్రతల పరిశీలకులు అజీత్‌సింగ్‌ను కోరిన వైఎస్సార్‌సీపీ

నరసరావుపేట: నియోజకవర్గంలోని 15 గ్రామాల్లో గల 48 పోలింగ్‌స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్‌తో పాటు ప్రత్యేక సీసీ కెమోరాలు ఏర్పాటు చేయాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎలక్షన్ చీఫ్ ఏజెంట్, న్యాయవాది కాకుమాను బాలహనుమంతరెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం ఎన్నికల శాంతిభద్రతల పరిశీలకులు అజిత్‌సింగ్‌ను కలిసి రిప్రజంటేషన్ అందజేశారు. నియోజకవర్గంలోని నరసరావుపేట మండలంలోని యల్లమంద గ్రామంలో 231, 232, 233, 234 పోలింగ్ బూత్‌లు, ఇసప్పాలెం గ్రామంలోని 83, 84, 85, రావిపాడులోని 69, 72, 73, కేసానుపల్లిలోని 94, 95, 96బూత్‌లు, కేఎం అగ్రహారంలోని 79, 80, పమిడిపాడులోని 65, 66,67,68, పెదరెడ్డిపాలెం 81, 82, ఇక్కుర్రు 208, పట్టణంలోని బరంపేట 104, 105, 106, 107, రొంపిచర్ల మండలంలోని తుంగపాడులోని 61, 62, గోగులపాడు 41, 43, పరగటిచర్ల 18, 19, సుబ్బయ్యపాలెం 46, ముత్తనపల్లి 53, 54, కర్లకుంట 23, 25, 26, 27 బూత్‌లలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆయా ప్రాంతాల్లోని టీడీపీ వర్గీయులు ఎస్‌సీ, ఎస్‌టీ, బీసీ, మైనార్టీలను పోలింగ్ బూత్‌ల వద్దకు రానీయకుండా భయభ్రాంతులకు గురిచేస్తారన్నారు.

రూరల్‌లో ఏర్పాట్లు ఇలా

నరసరావుపేట రూరల్: సార్వత్రిక ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీ పరిధిలోని 83 పోలింగ్ స్టేషన్‌ల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలకు పోలింగ్ జరుగనుంది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చే ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఓటర్లు ఎండ వేడిమి గురికాకుండా ఉండేందుకు పోలింగ్ కేంద్రం ఆవరణలో టెంట్లు సిద్ధం చేశారు. పోలింగ్‌కు వీలుగా క్యూలైన్‌లు ఏర్పాటు చేశారు.

యడ్లపాడులో పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి



జగ్గాపురం గ్రామంలోని హైస్కూల్లో బారికేడ్లు ఏర్పాటు చేసిన దృశ్యం



పోలింగ్ సామగ్రితో కేంద్రానికి హాజరవుతున్న అధికారులు



పోలింగ్ కేంద్రానికి వస్తున్న ఎన్నికల సిబ్బంది

యడ్లపాడు: సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు మండలంలోని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సహాయ ఎన్నికల అధికారి మొహమ్మద్ ఆఫ్రిపున్నీసా బేగం తెలిపారు. ఆదివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ మండలం పరిధిలోని 18 గ్రామ పంచాయతీల్లో 44,381 మంది ఓటర్లు ఉన్నారని, వీటిలో 21,393 మంది పురుషులు, 22,988 మంది మహిళా ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. 58 నుంచి 114 నంబర్ వరకు గల మొత్తం 57 పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోనున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు షామియాన, బ్యారికేడ్ల ఏర్పాటు పూర్తి చేసినట్లు వెల్లడించారు. సాయంత్రానికి ఒక్కొక్క పోలింగ్ కేంద్రానికి ఆరుగురు చొప్పున పీవో, ఏపీవో, ఓపీవోలు ఆర్టీసీ బస్సుల్లో తమ ఎన్నికల సామగ్రితో తరలివచ్చారు. ఎన్నికల నిర్వహణకు వచ్చిన అధికారులకు సచివాలయ సిబ్బంది, రూట్ ఆఫీసర్లు, సెక్టార్ ఆఫీసర్లు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేశారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ నిర్వహణ ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటును తప్పక సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అందరూ ఓటు వేయాలి

బొల్లాపల్లి: ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఏఆర్‌ఓ బీవీ రమణారావు సూచించారు. సోమవారం ఆయన సాక్షితో మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నేడు జరగనున్న పోలింగ్‌కు సర్వం సిద్ధం చేశామన్నారు. మండలంలో 6 సెక్టార్లు, 11 రూట్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. వీటి పరిధిలో 61 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, వీటిలో మహిళలు, పురుషులు మొత్తం ఓటర్లు 54095 మంది ఉన్నారు.

చిలకలూరిపేటలో పోలింగ్‌కు సర్వం సిద్ధం

- నియోజకవర్గంలో మొత్తం ఓట్లు 2,26,646
- పురుషులు 1,08,392 మహిళలు 1,18,205
- ఇతరులు 49 మంది



పట్టణంలోని ఆర్‌వీఎస్‌హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం



సీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సామగ్రి సిద్ధం చేసుకుంటున్న సిబ్బంది

చిలకలూరిపేట: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి చిలకలూరిపేట నియోజకవర్గానికి సోమవారం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నిలకు సర్వం సిద్ధమైంది. వైఎస్సార్ సీపీ తరుపున కావటి శివనాగ మనోహర్ నాయుడు, టీడీపీ తరుపున ప్రత్తిపాటి పుల్లారావు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ తరుపున మద్దుల రాధాకృష్ణ, బీఎస్పీ తరుపున కొప్పుల బాబురావు, ఇతర పార్టీలు, ఇండిపెండెంట్లుగా మొత్తం 25 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. నియోజకవర్గం మొత్తంలో 2,26,646 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,08,392 కాగా, మహిళలు 1,18,205, ఇతరులు 49 మంది ఉన్నారు. పట్టణ పరిధిలో మొత్తం 86,840 ఓట్లు ఉండగా ఇందులో పురుషులు 40,754 , మహిళలు 46,064, ఇతరులు 22 మంది ఉన్నారు. చిలకలూరిపేట మండలంలో మొత్తం 42,256 ఓట్లు ఉండగా పురుషులు 20,349, మహిళలు 21,907 మంది ఉన్నారు. నాదెండ్ల మండలంలో మొత్తం ఓట్లు 53,169 ఉండగా ఇందులో పురుషులు 25,896, మహిళలు 27,246 ఇతరులు 27 మంది ఉన్నారు. యడ్లపాడు మండలంలో మొత్తం ఓట్లు 44,381 కాగా పురుషులు 21,393 మహిళలు 22,988 మంది ఉన్నారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 241 పోలింగ్ కేంద్రాలు ఉండగా, వీటిలోని 32 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి నారదముని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా 25 మంది సెక్టార్ ఆఫీసర్లు, 48 మంది రూట్ ఆఫీసర్లను నియమించినట్లు ఆయన చెప్పారు. మొత్తం 1205 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటారన్నారు.మరో 200 మంది రిజర్వ్‌లో అందుబాటు ఉంచారు. 39 మంది మైక్రో అబ్జర్వర్లు ఎన్నికలను పర్యవేక్షిస్తారన్నారు.

చిలకలూరిపేట మండలంలోని కమ్మవారిపాలెం, ఈవూరివారిపాలెం, యడవల్లి, కుక్కపల్లివారిపాలెం, కావూరు, కట్టుబడివారిపాలెం, మద్దిరాల గ్రామాలను సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించారు. నాదెండ్ల మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెం, కనపర్రు, చందవరం, జంగాలపల్లె, సాతులూరు,గొరిజవోలు, ఎండుగంపాలెం, ఇర్లపాడు గ్రామాలు సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. యడ్లపాడు మండలంలోని ఉన్నవ, ఉప్పరపాలెం, కారుచోల, గుత్తావారిపాలెం, సొలస, తిమ్మాపురంలను గుర్తించారు. పట్టణ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన 12 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవిగా గుర్తించినట్లు అర్బన్ సీఐ పి.రమేష్ తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును ఉపయోగించుకొనేలా పోలింగ్ కేంద్రాల వద్ద షామియానాలు, బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు. అదనపు పోలీసు బలగాలు ఎన్నికల విధులకు తరలివచ్చాయి.

పోలింగ్ సిబ్బంది ఇప్పటికే వారికి కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వచ్ఛగా ఓటు హక్కు ఉపయోగించుకోవాలని రిటర్నింగ్ అధికారి కోరారు.

క్లుప్తంగా

రూరల్ పరిధిలో ఏర్పాట్లు ఇలా...



నరసరావుపేట రూరల్: సార్వత్రిక ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీ పరిధిలోని 83 పోలింగ్ స్టేషన్‌ల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలకు పోలింగ్ జరుగనుంది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు వచ్చే ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఓటర్లు ఎండ వేడిమి గురి కాకుండా ఉండేందుకు పోలింగ్ కేంద్రం ఆవరణలో టెంట్లు సిద్ధం చేశారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు వీలుగా క్యూలైన్‌లు ఏర్పాటు చేశారు. నియోజకవర్గ కేంద్రమైన నరసరావుపేట నుంచి ఆదివారం సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు.

శావల్యాపురంలో 34 పోలింగ్ కేంద్రాలు

శావల్యాపురం: నేడు జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలోని 34 పోలింగ్ కేంద్రాలను తహసీల్దారు నక్కాలక్ష్మి లావణ్య ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ ఎన్నికల సజావుగా జరిగేందుకు ప్రజలందరూ తమవంతు సహకారం అందించాలన్నారు. 34 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ అధికారులు సిబ్బంది మౌలిక వసతులు తదితరవన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించామన్నారు. జిల్లా కలెక్టరు సారథ్యంలో 34 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన పీవో, ఏపీవోలకు ఎన్నికల నియమావళి నిబంధనలు సూచనలు చేశామన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో 32 వేల 625 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఇబ్బందులు పడకుండా క్యూలైను పాటించే విధంగా బారికేడ్లు, ఎండ తాపం తగలకుండా ఉండేలా టెంటులు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బీఎల్‌వోలు కూడా పర్యవేక్షణ చేస్తూ విధి విధానాలు వివరించినట్లు తెలిపారు. డిప్యూటీ తహసీల్దారు వేముల వెంకట నాగరాజు, పెరి సోముల నాసరయ్య తదితరులు ఉన్నారు.

పోలీసు బందోబస్తు పటిష్టం

శావల్యాపురం: నేడు జరిగే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్ ఆదివారం తెలిపారు. స్థానిక పోలీసు స్టేషను సీఐ మాట్లాడుతూ రూరల్ పరిధిలో నాలుగు మండలాలు ఉండ గా అన్నీ పోలింగ్ కేంద్రాల పరిధిలో కేంద్ర బలగాలు కాకుండా ఆదనంగా 1000 మంది పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో మండలానికి కేంద్ర బలగాలు కాకుండా 200 మంది పోలీసులను కేటాయించామన్నా రు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో సీసీ కెమెరాలతో పాటు పోలీసు బందోబస్తు నడుము స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు.
అల్లర్లు, గొడవులకు తావులేకుండా ముందస్తుగా ఇరుపార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు సంయమనం పాటించాలని ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే అటువంటి వారి పై చట్టపరంగా కేసులు నమోదు చేస్తామన్నా రు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కూడా ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల దూరం ఉండాలన్నారు. ఎన్నికల ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ప్రజలందరూ పోలీసులకు సహకరించాలన్నారు. ఎస్సై చల్లా సురేష్, రైటరు శ్రీనివాసరావు ఉన్నారు.

అందరూ ఓటు వేయాలి

బొల్లాపల్లి: ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఏఆర్‌ఓ బీవీ రమణారావు సూచించారు. సోమవారం ఆయన సాక్షితో మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నేడు జరగనున్న పోలింగ్‌కు సర్వం సిద్ధం చేశామన్నారు. మండలంలో 6 సెక్టార్లు, 11 రూట్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. వీటి పరిధిలో 61 పోలింగ్ బూత్‌లు ఉన్నాయని, వీటిలో మహిళలు, పురుష లు మొత్తం ఓటర్లు 54095 మంది ఉన్నారు.

జగనన్నా.. నీ పాలన మెరుగన్నా

- ఐదేళ్ల జగనన్న పాలనలో బలమైన అభివృద్ధి
- నరసరావుపేటలో అభివృద్ధి పరుగులు
- రూ.రెండు వేల కోట్లకు సంక్షేమం

నరసరావుపేట: నియోజకవర్గంలో గత ఐదేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోని జగనన్న పాలనలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చోటు చేసుకున్నాయి. ఇవి ఎంతగా అంటే.. సుమారుగా రూ.2 వేల కోట్లకు పైమాటే. నవరత్నాల పేరిట ప్రజలకు చేరువైన అంశాలు ఎన్నో. నాడు ఒక్క అవకాశం ఇవ్వమని చెప్పిన జగనన్నకు ఓటువేసి పట్టం కట్టిన నియోజకవర్గ వాసుల చెంతకు ఎన్నో సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు దరిచేరాయి. 'అవసరం ఉన్నప్పుడు నువ్వా అని పిలిచి తీరా అవసరం తీరాక నువ్వెంత' అనే తరహా నాయకత్వం మాదిరిగా కాకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశలో పయనింప చేశారు డాక్టర్ గోపిరెడ్డి. నేటి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ సీపీ హయాంలో ఒనగూడిన కొన్ని అంశాలను ఓమారు పరిశీలన చేస్తే..

టిడ్కో నిర్వాసితులకు..



కేశానుపల్లి రోడ్డులో గత ప్రభుత్వంలో 1504 టిడ్కో గృహాలు మంజూరు కాగా, వారు 1250 గృహాలనే నిర్మించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మిగతా గృహాలను నిర్మించి లబ్ధిదారులు నివాసం ఉండేందుకు కావల్సిన మౌలిక వసతులైన రోడ్లు, డ్రైయిన్లు, తాగునీటి వసతికోసం రూ.16 కోట్లు ఖర్చు చేశారు. తొలి విడతగా 650 మందికి ప్లాట్లు పంపిణీ చేశారు.

అభయదాయిని.. ఆరోగ్యదాయిని..



ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించిన కరోనా మహమ్మారిని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొంది. స్థానిక లింగంగుంట్ల కాలనీలో నిర్మించిన నూతన ప్రభుత్వ వైద్యశాల భవనంలో రూ.4 కోట్ల వ్యయంతో మౌలిక వసతులు ఏర్పాటుచేయటంతో పాటు ఆక్సిజన్ ప్లాంట్లను ఏర్పాటుచేసి రెండు ఫేజ్‌ల వలన కరోనా వ్యాపించిన ఐదు వేలమందికి వైద్యచికిత్సలు ఈ హాస్పిటల్ ద్వారా అందజేశారు.

రూపురేఖలు మారిన పాఠశాలలు



పట్టణంలోని పలు పురపాలక స్కూళ్ల రూ.9 కోట్ల వ్యయంతో సుందరంగా తీర్చిదిద్ది పేద విద్యార్థులు చదువుకునేందుకు కావల్సిన మౌలిక వసతులు కల్పించారు. ఆంగ్ల మీడియం ప్రవేశపెట్టారు. ప్రకాష్‌నగర్ తిలక్ స్కూలును హైస్కూలుగా అప్‌గ్రేడ్ చేసి పదోతరగతి విద్యార్థులు చదువుకునేందుకు ఏర్పాట్లు చేశారు.

జిల్లా కేంద్రంగా నరసరావుపేట



2022లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన నూతన జిల్లాల్లో పల్నాడు జిల్లాను నరసరావుపేట కేంద్రంగా ఏర్పాటు చేశారు. దీంతో సుమారు 2.80 లక్షల మంది ప్రజలకు ప్రయోజనం చేకూరింది. కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలతో పాటు, పలుచోట్ల జిల్లా కార్యాలయాలను ఏర్పాటు చేశారు. సుమారు 2 వేల మంది ఉద్యోగులు నూతనంగా నరసరావుపేట పట్టణానికి వచ్చి అద్దె గృహాల్లో ఉంటున్నారు. దీని వల్ల వ్యాపారాలు పెరిగాయి.

15 వేల మందికి ఇళ్లపట్టాలు



వైఎస్సార్ జగనన్న ఇళ్లపట్టాలు పథకం కింద నియోజకవర్గంలో 15 వేలమందికి ఇళ్లపట్టాలు అందజేశారు. వినుకొండరోడ్డు, టిడ్కో గృహాల వద్ద జగనన్న కాలనీలు ఏర్పాటు చేశారు. వేల మంది పేదలు ప్రభుత్వం చేసిన సహాయంతో ఇళ్లను నిర్మించుకున్నారు. ఇప్పుడవి ఒక ఊళ్లుగా తయారయ్యాయి.

ఆరామక్షేత్ర నిర్మాణం



పట్టణంలో నివాసం ఉండే సుమారు 20 వేలమంది కాపు, తెలగ వర్గీయులకోసం ఎమ్మెల్యే గోపిరెడ్డి బరంపేటలో మున్సిపల్ స్థలం కేటాయించి ఆరామక్షేత్రం నిర్మించారు. దీంతో వారందరికీ ప్రయోజనం చేకూరింది.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు



గత 60ఏళ్లగా ప్రైవేటు డిగ్రీ కళాశాలలకే పరిమితమైన నరసరావుపేట పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశారు. దీంతో వందలాదిమంది పేద విద్యార్థులు నాలుగు గ్రూపుల్లో ఉచితంగా నేడు డిగ్రీ విద్యను చదువుతున్నారు.

నేడే సార్వత్రిక ఎన్నికల పోరు





మున్సిపల్ బాలికల హైస్కూలు, మున్సిపల్ కార్యాలయంలో పోలింగ్‌కు చేసిన ఏర్పాట్లు

- భవితవ్యం తేల్చనున్న మొత్తం ఓటర్లు 2,32,778 మంది
- పురుషులకంటే మహిళలు 6,444 మంది అధికం
- 246 బూత్‌లకు 1691 మంది అధికారుల విధులు

నరసరావుపేట: నియోజకవర్గంలో అసెంబ్లీ, పార్లమెంటు సార్వత్రిక ఎన్నికలు సోమవారం జరగనున్నాయి. పోలింగ్ ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు నిర్వహించనున్నారు. దీనికి కావల్సిన ఏర్పాట్లను ఆర్వో, ఆర్డీవో పి.సరోజని పూర్తి చేశారు. స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలలో నియోజకవర్గంలోని 246 పోలింగ్ బూత్‌లకు కావాల్సిన ఈవీఎంలు, వీవీ ప్యాడ్స్, ఇతర ఎన్నికల సామగ్రి అందజేశారు. సాయంత్రం ఎసిబ్బంది తమ సామగ్రిని తీసుకొని వారికి కేటాయించిన బూత్‌లకు బయలుదేరి వెళ్లారు.

పోలింగ్ బూత్‌లు.. అధికారులు

నియోజకవర్గంలో 246 పోలింగ్ బూత్‌లు ఉండగా వాటిని 22 సెక్టార్లుగా విభజించారు.

మొత్తం ఓట్లు 2,32,778

నియోజకవర్గంలో మొత్తం 2,32,778 ఓట్లు ఉండగా, వారిలో పురుషులు 1,13,152, స్త్రీలు 1,19,596, ఇతరులు 30మంది ఉన్నారు. పురుషుల కంటే మహిళలు 6,444మంది అధికంగా ఉండటం విశేషం.

పోలింగ్ నిర్వహించేందుకు 271 మంది పోలింగ్ అధికారులు, మరో 271మంది అసిస్టెంట్ పోలింగ్ అధికారులు, 1065మంది ఓపీవోలు, 84మంది మైక్రో అబ్జర్వర్లుతో మొత్తం కలిపి 1691మంది ఎన్నికల విధులు నిర్వహించనున్నారు. ప్రతి బూత్‌కు ఆరుగురు ఉద్యోగులు విధుల్లో పాల్గొననున్నారు.

ప్రతి ఒక్కరికీ రెండు ఓట్లు

పోలింగ్‌లో పాల్గొనే ప్రతి ఒక్క ఓటరు రెండు ఓట్లు వేయాల్సి ఉంది. అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు జరుగుతుండటంతో రెండు ఈవీఎంల ద్వారా రెండు బటన్లు నొక్కి ఓట్లు వేయాలి.

ఎన్నికలకు సర్వం సిద్ధం

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు బలగాలు



నాదెండ్ల: గణపవరం శ్రీ చుండి రంగనాయకులు ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల విధుల్లో పాల్గొననున్న సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ చేశారు. చిలకలూరిపేట ఎన్నికల అధికారి నారద ముని, ఏఈఆర్వోలు జ్వాలా నరసింహం, అష్రిఫున్నిసాబేగం, గోవిందంరావు, జనరల్ అబ్జర్వర్ షామణిపాండే, నరసరావుపేట డీఎస్పీ వర్మ పర్యవేక్షించారు. చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలో 239 పోలింగ్ కేంద్రాలతో పాటూ మరో రెండు యాగ్జిలరీ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్సు ద్వారా పోలీసుల భద్రత నడుమ సామగ్రి కేంద్రాలకు తరలించారు.

రొంపిచర్లలో పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి



పోలింగ్ స్టేషన్‌లకు చేరుతున్న పోలింగ్ అధికారులు, సిబ్బంది



పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లు

రొంపిచర్ల: మండలంలో సోమవారం నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన నరసరావుపేట నుంచి ఎన్నికల సిబ్బంది ప్రత్యేక వాహనాల్లో ఆదివారం పోలింగ్ స్టేషన్‌లకు చేరారు. పోలింగ్ నిర్వహణకు అవసరమైన ఈవీఎంలు, రికార్డు సామగ్రి కూడా పోలింగ్ అధికారులు వెంట తెచ్చుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో 53,552 మంది ఓటర్లు ఉండగా వీరందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు 64 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో ఎండను తట్టుకునేందుకు పోలింగ్ బూత్‌ల ముందర నీడను ఇచ్చేందుకు టెంట్‌లను కూడా ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్‌లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారికేడ్లను కూడా ఏర్పాటు చేశారు. ఇప్పటికే ప్రభుత్వ అధికారులు ఇంటింటికీ తిరిగి ఓటర్ స్లిప్‌లను పంపిణీ చేశారు. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది కొన్ని గ్రామాల్లో కవాతు నిర్వహించారు. గ్రామాల్లో ఎలాంటి అలజడులు జరగకుండా ఉండేందుకు ముందు జాగర్త చర్యగా బైండోవర్ కేసులు కూడా నమోదు చేశారు.

యడ్లపాడులో పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

యడ్లపాడు: సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు మండలంలోని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సహాయ ఎన్నికల అధికారి మొహమ్మద్ అఫ్రీఫున్నీసా బేగం తెలిపారు. ఆదివారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ మండలం పరిధిలోని 18 గ్రామ పంచాయతీల్లో 44,381 మంది ఓటర్లు ఉన్నారని, వీటిలో 21,393 మంది పురుషులు, 22,988 మంది మహిళా ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. 58 నుంచి 114 నంబర్ వరకు గల మొత్తం 57 పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోనున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు షామియాన, బ్యారికేడ్ల ఏర్పాటు పూర్తి చేసినట్లు వెల్లడించారు. సాయంత్రానికి ఒక్కొక్క పోలింగ్ కేంద్రానికి ఆరుగురు చొప్పున పీవో, ఏపీవో, ఓపీవోలు ఆర్టీసీ బస్సుల్లో తమ ఎన్నికల సామగ్రితో తరలి వచ్చారు. ఎన్నికల నిర్వహణకు వచ్చిన అధికారులకు సచివాలయ సిబ్బంది, రూట్ ఆఫీసర్లు, సెక్టార్ ఆఫీసర్లు ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఎన్నికల నిర్వహణకు సిద్ధం చేశారు.

48 పోలింగ్‌స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటుచేయండి

పోలీసు శాంతిభద్రతల పరిశీలకులు అజిత్‌సింగ్‌ను కోరిన వైఎస్సార్ సీపీ

నరసరావుపేట: నియోజకవర్గంలోని 15 గ్రామాల్లో గల 48 పోలింగ్‌స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్‌తో పాటు ప్రత్యేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఎలక్షన్ చీఫ్ ఏజెంట్, న్యాయవాది కాకుమాను బాల హనుమంతరెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం ఎన్నికల శాంతిభద్రతల పరిశీలకులు అజిత్‌సింగ్‌ను కలిసి రిప్రజంటేషన్ అందజేశారు. నియోజకవర్గంలోని నరసరావుపేట మండలంలోని యల్లమంద గ్రామంలో 231, 232, 233, 234 పోలింగ్ బూత్‌లు, ఇసప్పాలెం గ్రామంలోని 83, 84, 85, రావిపాడులోని 69, 72, 73, కేసానుపల్లిలోని 94, 95, 96బూత్‌లు, కేఎం అగ్రహారంలోని 79, 80, పమిడిపాడులోని 65, 66,67,68, పెదరెడ్డిపాలెం 81, 82, ఇక్కుర్రు 208, పట్టణంలోని బరంపేట 104, 105, 106, 107, రొంపిచర్ల మండలంలోని తుంగపాడులోని 61, 62, గోగులపాడు 41, 43, పరగటిచర్ల 18, 19, సుబ్బయ్యపాలెం 46, ముత్తనపల్లి 53, 54, కర్లకుంట 23, 25, 26, 27 బూత్‌లలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆయా ప్రాంతాల్లోని టీడీపీ వర్గీయులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారీలను పోలింగ్ బూత్‌ల వద్దకు రానీయకుండా భయభ్రాంతులకు గురిచేస్తారన్నారు.

చిలకలూరిపేటలో పోలింగ్‌కు సర్వం సిద్ధం

చిలకలూరిపేట: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి చిలకలూరిపేట నియోజకవర్గానికి సోమవారం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నిలకు సర్వం సిద్ధమైంది. వైఎస్సార్ సీపీ తరుపున కావటి శివనాగ మనోహర్ నాయుడు, టీడీపీ తరుపున ప్రత్తిపాటి పుల్లారావు పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ తరుపున మద్దుల రాధాకృష్ణ, బీఎస్పీ తరుపున కొప్పుల బాబురావు, ఇతర పార్టీలు, ఇండిపెండెంట్లుగా మొత్తం 25 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. నియోజకవర్గం మొత్తంలో 2,26,646 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,08,392 కాగా, మహిళలు 1,18,205, ఇతరులు 49 మంది ఉన్నారు. పట్టణ పరిధిలో మొత్తం 86,840 ఓట్లు ఉండగా ఇందులో పురుషులు 40,754 , మహిళలు 46,064, ఇతరులు 22 మంది ఉన్నారు. చిలకలూరిపేట మండలంలో మొత్తం 42,256 ఓట్లు ఉండగా పురుషులు 20,349, మహిళలు 21,907 మంది ఉన్నారు. నాదెండ్ల మండలంలో మొత్తం ఓట్లు 53,169 ఉండగా ఇందులో పురుషులు 25,896, మహిళలు 27,246 ఇతరులు 27 మంది ఉన్నారు. యడ్లపాడు మండలంలో మొత్తం ఓట్లు 44,381 కాగా పురుషులు 21,393 మహిళలు 22,988 మంది ఉన్నారు.